www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 141 | హైదరాబాద్ | ఆదివారం | 14-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే..

**హైదరాబాద్,సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాటపట్టిన విషయం తెలిసిందే. ఈ నెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థుల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ రియాక్ట్ అయ్యారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X' (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు యువతను నిలువునా మోసం చేశాయని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక ప్రైవేటు కళాశాలలు మూతపడే దుస్థితి వచ్చాయని బండి సంజయ్ అన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులు తమ సర్టిఫికెట్లను కళాశాలల నుంచి తీసుకోలేకపోతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. ఇక యాజమాన్యాలు, సిబ్బంది జీతాలు లేక అవస్థలు పడుతున్నారని.. తాము నమ్ముకున్న సంస్థలు కళ్లెదుటే కూలిపోతున్నాయని అన్నారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ పాలనా వైఫల్యమేనని తెలిపారు.



## కొడంగల్‌కు తరలించిన బీడీఎస్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం..

సిద్దిపేట బీడీఎస్ కాలేజీని కొడంగల్‌కు తరలించారంటూ హరీశ్ ఆగ్రహం

తమ ప్రభుత్వం రాగానే కాలేజీని తిరిగి సిద్దిపేటకు తీసుకొస్తామని వ్యాఖ్య

యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్నారని ఆందోళన



2

## ఐజ్వాల్‌కు రైలు వచ్చేసింది..

### చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ

మిజోరంలో కీలకమైన బైరబీ-సైరంగ్ రైల్వే లైన్‌ను ప్రారంభించిన ప్రధాని

రాష్ట్రంలో రూ.9,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం

దేశ రైల్వే మ్యాప్‌పైకి చేరిన నాలుగో ఈశాన్య రాజధానిగా ఐజ్వాల్

ఢిల్లీ, కోల్‌కతా, గువాహటిలకు మూడు కొత్త రైలు సర్వీసుల ప్రారంభం

**రైల్వే లైన్ నిర్మాణానికి రూ.8,070 కోట్ల ఖర్చు**

పలు రహదారులు, వంతెన, ఎల్‌పీజీ ప్లాంట్‌కు ప్రధాని శంకుస్థాపన



**మిజోరం సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

ఈశాన్య రాష్ట్రమైన మిజోరం అభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. రాష్ట్ర రాజధాని ఐజ్వాల్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించే అత్యంత కీలకమైన బైరబీసైరంగ్ రైల్వే లైన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ చారిత్రాత్మక పర్యటనలో భాగంగా ఆయన రాష్ట్రవ్యాప్తంగా రూ.9,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో, గువాహటి, అగర్తల, ఇటానగర్ తర్వాత రైలు మార్గంతో అనుసంధానమైన నాలుగో ఈశాన్య రాజధానిగా ఐజ్వాల్ నిలిచింది.

51.38 కిలోమీటర్ల పొడవైన

..మిగతా 2లో

## నువ్వు మగాడివైతే వెంటనే రాజీనామా చేయ్..

### కడియం శ్రీహరికి సవాల్

తాటికొండ రాజయ్య కడియం శ్రీహరి పై ఘాతుక విమర్శలు

"నువ్వు మగాడివైతే వెంటనే రాజీనామా చేయి" – ఫైర్ ఫుల్ హెచ్చరిక

కాంగ్రెస్‌కి పార్టీ మార్చిన కడియం శ్రీహరి పై అవమానం

స్పీకర్ చర్యలు లేకపోతే న్యాయస్థానం వరకు కేసులు – రాజయ్య హెచ్చరిక



**హైదరాబాద్ సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి రాజీనామా చేసేందుకు తగిన సమయం ఆసన్నమని తాటికొండ పేర్కొన్నారు. తాటికొండ రాజయ్య వ్యాఖ్యల ప్రకారం, "కడియం శ్రీహరి వద్ద సిగ్గు, చీము, నెత్తురు లేదు. బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన MLA పదవికి వెంటనే రాజీనామా చేయాలి. వరంగల్ పౌరుషం

..మిగతా 2లో

## కార్మికుల చెమట.. పెద్దలకు మూట

### పెద్దలకు సంచులు.. కంపెనీలకు 'బీమా' డబ్బులు!

కార్మికశాఖలోని బీమా స్కామ్‌లో సంచలన విషయాలు

ఔటర్‌రింగురోడ్డు వద్ద కార్లు మారిన డబ్బు సంచులు

కార్మికశాఖ అధికారికి చేరిన డబ్బు రూ.18 కోట్లకుపైనే

'ప్రత్యేక' అధికారికి ఇంతకు నాలుగురెట్లు ముడుపులు

ప్రభుత్వసంస్థలను అడ్డుకున్నందుకే ముట్టాయన్న ఆరోపణలు




**హైదరాబాద్ సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

కార్మికశాఖలో వెలుగుచూసిన బీమా కుంభకోణంలో తవ్వినకొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. స్కామ్ వెనుక ఉన్న పెద్దలకు సంచుల మూటలు అందినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ స్కామ్‌లో చక్రం తిప్పిన కార్మిక శాఖముఖ్య అధికారికి హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డులో డబ్బుల మూటలు అందాయని, ఈ తతంగాన్ని నడిపిన సీఎంవోలోని ప్రత్యేక అధికారికి నాలుగురెట్లు చేరినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. బీమా టెండర్లలో

..మిగతా 2లో



## కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కు కోసం కసరత్తు

కృష్ణా జలాల్లో తెలంగాణా హక్కు కోసం రేవంత్ రెడ్డి ఆదేశాలు

ఢిల్లీ ట్రిబ్యునల్‌లో 904 టీఎంసీల సాధనపై దృష్టి

కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల ఏపీకి లాభం, తెలంగాణకు నష్టం

శ్రీశైలం, నాగార్జునసాగర్ జల విద్యుత్ ప్రాజెక్టులకు ప్రమాదం

**హైదరాబాద్ సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడా వదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను

..మిగతా 2లో

## మీరు చేస్తే సంసారం.. మేం చేస్తే వ్యభిచారమా

కుటుంబ సభ్యుల ఒత్తిడితోనే కేటీఆర్ బయట తిరుగుతున్నారని ఎద్దేవా

బీఆర్ఎస్ పార్టీకి ఎన్ని లేపనాలు పూసినా బతకదని ఘాటు విమర్శ

కేటీఆర్ పర్యటనలతో డీజిల్ ఖర్చు తప్ప ఉపయోగం శూన్యమని సెటైర్



**హైదరాబాద్ సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను చూస్తే తనకు జాలి కలుగుతోందని

..మిగతా 2లో

## స్కూల్ ముసుగులో డ్రగ్స్ దందా

- బోయినపల్లి మేధా స్కూల్‌లో భారీగా తయారీ
- స్కూల్ డైరెక్టరే కీలక సూత్రధారి
- ఈగల్ టీమ్ తనిఖీల్లో ముఠా గుట్టురట్టు






2

## ఆ 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు పక్కా..

### సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్..

ఆరు నుంచి తొమ్మిది నెలల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని జోస్యం

గ్రూప్1 పోస్టులను రూ.1,700 కోట్లకు అమ్ముకున్నారని తీవ్ర ఆరోపణ

యూరియాను కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని మండిపాటు





**హైదరాబాద్ సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాజకీయాలు మరోమారు వేడెక్కాయి. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల చేత రాజీనామాలు చేయించి ఎన్నికలకు వస్తే ఎవరి సత్తా ఏమిటో తేల్చుకుందామని అన్నారు. "రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు. ఎన్నికల్లో చూసుకుందాం" అని వ్యాఖ్యానించారు. రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఉప ఎన్నికలు

..మిగతా 2లో

## జెండాలు, పార్టీల్లేవ్

మాది రైతు సంక్షేమ ఎజెండా

ధర్నా చేయాలనే భావన ఉండదు

మైక్ పీకేస్తే ఉద్యమాలు ఆగిపోవు

ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్ సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

జెండాలు, పార్టీలు పక్కన పెట్టి రైతు సంక్షేమమే తమ అజెండా అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్‌లో రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆయన, రైతుల సమస్యలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. రైతులు సాధారణంగా పొలాల్లో పంటలు పండించుకుంటూ గౌరవంగా బతకాలని కోరుకుంటారని, కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు వాటిని గుర్తు చేయాల్సిన అవసరం వస్తుందని ఈటల అన్నారు. 'రైతులు టెంట్ వేసి మైక్ పెడితే అది పీకేస్తే

..మిగతా 2లో



# స్కూల్ ముసుగులో డ్రగ్స్ దందా


- **బోయినపల్లి మేధా స్కూల్‌లో భారీగా తయారీ**
- **స్కూల్ డైరెక్టరే కీలక సూత్రధారి**
- **ఈగల్ టీమ్ తనిఖీల్లో ముఠా గుట్టురట్టు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

చదువులలో మేటిగా తీర్చిదిద్దే పాఠశాల అది. చదువులతల్లిని పూజించే స్థానం అది. అలాంటి స్థానంలో డ్రగ్స్ తయారీ చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. సికింద్రాబాద్‌లోని బోయినపల్లి పరిధిలో ఉన్న మేధా హైస్కూల్‌ను అక్రమ మత్తు పదార్థాల తయారీ కేంద్రంగా మార్చిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. పిల్లలకు విద్యాలయంగా ఉండాల్సిన స్కూల్‌లో పెద్ద ఎత్తున డ్రగ్స్ తయారీ జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) టీం భారీ ఆపరేషన్ చేపట్టింది. స్కూల్ డైరెక్టర్‌తో పాటు నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు, 7 కేజీల ఆల్ఫాజోలం (అల్ప్రాజోలం), రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈగల్ టీం రాయల్ ఉస్మానియా పోలీస్ స్టేషన్‌తో కలిసి శనివారం రాత్రి ఈ తనిఖీలు నిర్వహించింది. స్కూల్ ఆఫీస్ రూమ్‌తో పాటు మరో రెండు రూముల్లో రియాక్టర్లు, కెమికల్స్, తయారీ సామగ్రి, ప్యాకింగ్ మెటీరియల్స్ దొరికాయి.

ఆల్ఫాజోలం టాబ్లెట్లు పెద్ద ఎత్తున తయారు చేసి, విదేశాలకు సరఫరా చేస్తున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. స్కూల్ డైరెక్టర్ ఈ కార్యకలాపాలకు మాస్టర్ మైండ్‌గా ఉన్నాడని, స్కూల్ ముసుగులో ఈ దందాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈగల్ టీం ఏపీఎల్ (అంటీ పీపుల్స్ లీగల్) చట్టం, NDPS చట్టం కింద కేసు నమోదు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఈగల్ టీం, డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటూ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసేందుకు కృషి చేస్తోంది. ఈ రైడ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టిస్తోంది. పోలీసులు మరిన్ని దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు.




# కొడంగల్‌కు తరలించిన బీడీఎస్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం..

- **కొడంగల్‌కు తరలించిన బీడీఎస్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం..**
- **సిద్దిపేట బీడీఎస్ కాలేజీని కొడంగల్‌కు తరలించారంటూ హరీశ్ ఆగ్రహం**
- **తమ ప్రభుత్వం రాగానే కాలేజీని తిరిగి సిద్దిపేటకు తీసుకొస్తామని వ్యాఖ్య**
- **యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్నారని ఆందోళన**



**హైదరాబాద్ సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని వైశ్య భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. తాము సిద్దిపేటను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులపై అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందని తెలిపారు.

ప్రస్తుతం యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడుతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగాలు, ర్యాంకుల కోసమే కాకుండా, ఒక ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, గెలుపు ఓటములను తట్టుకునే స్ఫూర్తిని అవి అందిస్తాయని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యా రంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గురుపూజోత్సవం రోజున ప్రభుత్వం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సత్కరించి వారి సేవలను గుర్తించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


# ఐజ్వాల్‌కు రైలు వచ్చేసింది..

మొదటిపేజీ తరువాయి

ఈ రైల్వే ప్రాజెక్టు ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ మూడు కొత్త రైళ్లను కూడా జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో సైరంగ్‌ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతాసైరంగ్ ఎక్స్‌ప్రెస్ (వారానికి మూడుసార్లు), గువాహటిసైరంగ్ ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా మిజోరంలో పర్యాటకం, వాణిజ్యం గణనీయంగా పుంజుకోవడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును రూ.8,070 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. 45 సొరంగాలు, 55 ప్రధాన వంతెనలతో ఈ మార్గం నిర్మాణం అత్యంత సవాలుగా సాగిందని ఆయన వివరించారు. 2014కు ముందు ఈశాన్య రాష్ట్రాల రైల్వే ప్రాజెక్టులకు కేవలం రూ.2,000 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం వచ్చాక ఆ నిధులను ఐదు రెట్లు పెంచిందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

రైల్వే ప్రాజెక్టుతో పాటు ప్రధాని పలు కీలక రహదారులకు కూడా శంకుస్థాపన చేశారు. ఐజ్వాల్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రూ.500 కోట్లతో నిర్మించనున్న ఐజ్వాల్ బైపాస్ రోడ్, అలాగే తెన్జాల్-సియాల్‌సుక్, ఖాన్‌కాన్-రొంగురా రహదారుల పనులకు శ్రీకారం చుట్టారు. వీటితో పాటు, ఐజ్వాల్‌లోని ముఖాల్‌ఖాంగ్‌లో ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్‌కు, క్రీడాభివృద్ధి కోసం ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ హాల్‌కు, రెండు రెసిడెన్షియల్ పాఠశాలలకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు మిజోరం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది.



# కార్మికుల చెమట.. పెద్దలకు మూట

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వరంగ సంస్థలు పాల్గొనకుండా నిబంధలను తెరమీదికి తెచ్చినందుకు ఈ ముడుపులు చెల్లించినట్టు తెలిసింది.

**టెండర్ల నుంచే అవినీతి**

వాస్తవానికి బీమా కంపెనీలు ఎటువంటి మధ్యవర్తులు లేదా బ్రోకరేజ్ కంపెనీలు లేకుండా ప్రభుత్వానికి నేరుగా కొటేషన్లు సమర్పించవచ్చు. కానీ కార్మికశాఖలోకి దానకిశోర్ ప్రవేశం తో ఇదంతా పక్కదారి పట్టినట్టు బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వరంగ బీమా కంపెనీలు టెండర్లలో పాల్గొనకుండా, ప్రైవేట్ కంపెనీలకు నిధులను ధారపోయడానికి ఆంక్షల రూపంలో అడ్డంకులు సృష్టించినట్టు చెప్తున్నారు. సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించినవారే టెండర్లలో పాల్గొనడానికి అర్హులనే నిబంధన తీసుకొచ్చినట్టు సమాచారం. ప్రభుత్వరంగ సంస్థలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించడం నిబంధనలకు విరుద్ధం. అదితెలిసే ఈ నిబంధనను తెచ్చారని చెప్తున్నారు. ఫలితంగా న్యూ ఇండి యా అస్యూరెన్స్, నేషనల్, ఓరియంటల్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వంటి ప్రభుత్వరంగ సంస్థలు ఈ టెండర్‌కు దూరమయ్యాయని సమాచారం. దీంతో బీమా సొమ్ము ప్రైవేట్‌కు వెళ్లిపోయింది.

**ఈయనకు రెండు సంచులు..**
**సార్‌కు నాలుగు రెట్లు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత రెండేండ్లకాలంలో సంక్షేమబోర్డు వెబ్‌సైట్‌లో 53,940 దరఖాస్తులు పెం డింగ్‌లో ఉన్నాయి. వీటి క్లెయిమ్‌ల విలువ రూ.321.95




కోట్లు అని వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అంటే ఈ లెక్కన వార్షిక సగటు చెల్లింపులు రూ.150 కోట్లు కూడా మించబోవని బీమా రంగ నిపుణులు చెప్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ప్రైవేట్ బీమా రంగ కంపెనీలకు ఒక్క ఏడాదికే రూ.346 కోట్లు కట్టబెట్టింది. దీనిని బట్టే ఈ కుంభకోణంలో భారీ ఎత్తున డబ్బు చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీన్ని ధ్రువీకరించేలా ఇటీవల కొన్ని సంఘటనలు జరిగినట్టు కార్మిక శాఖలో చర్చ జరుగుతున్నది.

గతనెల మొదటి వారంలో కార్మిక శాఖ కీలక అధికారికి చెందిన వ్యక్తి ఒకరు గచ్చిబౌలి సమీపంలోని ఔటర్ రింగురోడ్డు వద్ద కొందరి నుంచి రెండు డబ్బు సంచులను అందుకొని కారులో పెట్టుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ రెండు సంచుల్లోని డబ్బు విలువ రూ.18 కోట్లకుపైనే అనే ప్రచారం జరుగుతున్నది. ఈ వ్యవహారాన్ని అదేశాఖలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ఒకరు వీడియో తీసినట్టుగా టంగుటూరి అంజయ్యభవన్‌లో చెప్పుకుంటున్నారు. ఈ కుంభకోణానికి కర్త, కర్మగా నిలిచి, సీఎంవోలో చక్రంతిప్పిన ప్రత్యేక అధికారికి అంతకు నాలు గు రెట్ల ముడుపులు అందినట్టు సమాచారం.

**షెల్ కంపెనీల ప్రవేశం**

ఏపీ ప్రభుత్వం అమలుచేసి అభాసుపాలైన బ్రోకింగ్ లైసెన్స్ విధానాన్నే తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెత్తికి ఎత్తుకున్నది. కార్మికశాఖ ఇన్‌చార్జి కమిషనర్‌గా దానకిశోర్ ఈ వ్యవహారాన్ని చక్కబెట్టినట్టు బీమారంగ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఓపెన్‌టెండర్ విధానంలో ట్రెయిల్ బ్లేజర్ అనే బ్రోకర్ కంపెనీకి బాధ్యతలు ఖరారుచేశారు. ట్రెయిల్ బ్లేజర్‌తో కలిపి ఏడు బ్రోకర్ కంపెనీలు ఈ బిడ్డింగ్‌లో పాల్గొన్నాయి. విచిత్రం ఏమిటంటే.. ఈ ఏడు కంపెనీలు కూడా ట్రెయిల్ బ్లేజర్‌కి షెల్ కంపెనీలేనని విశ్వసనీయంగా తెలిసింది. ఒకే వ్యక్తి ఈ కంపెనీల వెనకుండి బిడ్డింగ్‌లో పాల్గొన్నట్టు సమాచారం. ప్రైవేట్ బీమా సంస్థల టెండర్లలోనూ ట్రెయిల్ బ్లేజర్ కంపెనీ ప్రతినిధులే ఈఎండీ కట్టి మరీ టెండర్ వేయించి ప్రక్రియను పూర్తిచేసినట్టు తెలుస్తున్నది. అంటే, రూ.250 కోట్లు దారిమళ్లిన పరపతిలేని 'క్రెడిట్ యాక్సెస్' కంపెనీకి టెండర్ దక్కడంలోనూ ట్రెయిల్ బ్లేజర్ కంపెనీ పాత్ర ఉన్నట్టు స్పష్టమవుతున్నది.

**అప్పుడు ఏపీలోనూ ఇలాగే..**

ఏపీలో గత ప్రభుత్వ హయాంలో బీమా విధానంలో బ్రోకర్ సంస్థలను ప్రవేశపెట్టింది. దాదాపు 15 ప్రభుత్వ రంగ సంస్థలను బ్రోకర్ బీమా కంపెనీల గొడుకు కిందకు తీసుకువచ్చి గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని అక్కడ అమలుచేశారు. దీనికి ఓ బీమారంగ కన్సల్టెంట్‌ను ప్రభుత్వంలోకి తీసుకొని ప్రత్యేక అధికారాలు కట్టబెట్టారు. ఆయన ఏపీజీఐసీఎల్ (ఆంధ్రప్రదేశ్ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) స్థాపించి, గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ కోసం టెండర్లు పిలిచారు. టెండర్లలో పాల్గొనటానికి డిపాజిట్ నిబంధనను అమల్లోకి తీసుకొచ్చి, ప్రభుత్వ బీమా రంగ సంస్థలు టెండర్‌లో పాల్గొనకుండా చేశారు. దీంతో ప్రైవేటు కంపెనీలకు తివాచీ పరిచారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విధానాన్ని ఐఆర్‌డీఏఐ (భారత బీమా నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ) కూడా వ్యతిరేకించింది. దీన్ని చట్టవిరుద్ధమైన పాలసీగా పేర్కొన్నది. ఏపీ ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లింది. ఏపీజీఐసీఎల్ పాలసీని ఐఆర్‌డీఏఐ వ్యతిరేకించిన నేపథ్యంలో ఏపీఅర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఏపీయూఐఏఎంఎల్) ద్వారా బ్రోకింగ్ లైసెన్స్ విధానం అమల్లోకి తీసుకొచ్చారు. రెండేండ్ల వ్యవధిలోనే ఈ విధానంపై ప్రజలు, ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావటంతో వెనక్కి తగ్గారు.

## ఆ 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు పక్కా..

మొదటిపేజీ తరువాయి

రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

గద్వాల బీఆర్ఎస్ సభలో కేటీఆర్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆయన నిజంగా మగాడైతే ఆ పది మంది ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలి. అప్పుడు ఎన్నికల్లో ప్రజలు ఎవరి పనితీరు బాగుందో నిర్ణయిస్తారు" అని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ మాటను ఎందుకు గుర్తుచేసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. "అవసరమైతే రైలు కింద తలపెడతా కానీ కాంగ్రెస్‌లో చేరను అని చెప్పిన వ్యక్తి ఆయనే. ఇప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారాను అంటున్నారు. అది నిజంగా నియోజకవర్గ అభివృద్ధి కోసమా లేక ఆయన సొంత అభివృద్ధి కోసమా?" అని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ పలు సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో 563 గ్రూప్1 ఉద్యోగాలను ఒక్కొక్కటి రూ. 3 కోట్ల చొప్పున అమ్ముకున్నారని, దీని ద్వారా దాదాపు రూ.1,700 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. రైతులకు అందాల్సిన యూరియాను కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని... రైతులు ఎండలో, వానలో యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు.



## మీరు చేస్తే సంసారం.. మేం చేస్తే వ్యభిచారమా

మొదటిపేజీ తరువాయి

దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్ గద్వాల పర్యటన నేపథ్యంలో ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇంట్లోనూ, ఫామ్‌హౌస్‌లోనూ ఉండలేని పరిస్థితుల్లోనే కేటీఆర్ గాలికి తిరగడానికి బయటకు వచ్చారని అన్నారు.

కుటుంబ సభ్యుల నుంచి ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకోలేకే ఆయన జిల్లాల బాట పట్టారని మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. "ఒకవైపు సోదరి కవిత, మరోవైపు బావ హరీశ్‌రావు, ఇంకోవైపు తండ్రి కేసీఆర్ నుంచి వస్తున్న ఒత్తిళ్లతో కేటీఆర్ సతమతమవుతున్నారు. ఏం చేయాలో తెలియక, పార్టీ నాయకులు ఒక్కొక్కరుగా జారుకుంటుండటంతో ఇలా పర్యటనలు చేస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చచ్చిపోయిందని, ఈ నిజాన్ని కేటీఆర్ ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిదని హితవు పలికారు. ఆ పార్టీకి ఎన్ని లేపనాలు పూసినా లాభం లేదని, అవినీతి కంపు తప్ప మరో వాసన రాదని తీవ్రస్థాయిలో విమర్శించారు. కేటీఆర్ పర్యటనల వల్ల డీజిల్ ఖర్చు తప్ప మరే ప్రయోజనం లేదని, సోషల్ మీడియాలో స్టంట్ల కోసమే ఆయన సభలు పెడుతున్నారని ఆరోపించారు.

"బీఆర్ఎస్ చెప్పే చెత్త కబుర్లు వినడానికి తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన పాలమూరు ప్రజలు వారిని ఫామ్‌హౌస్‌కు పంపారు. వారి హయాంలో పాలమూరురంగారెడ్డి, తుమ్మిడిహట్టి, జూరాల వంటి కీలక ప్రాజెక్టులను గాలికొదిలేశారు" అని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే జూరాలపై రూ. 120 కోట్లతో కొత్త వంతెన నిర్మిస్తోందని తెలిపారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాత తమ ప్రాంతానికి ఏ పార్టీ అవసరం లేదన్నారు. పదేళ్ల పాటు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మింగేసిన బకాసురులు బీఆర్ఎస్ నేతలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.



## నువ్వు మగాడివైతే వెంటనే రాజీనామా చేయ్..

మొదటిపేజీ తరువాయి

నువ్వు మగాడివైతే వెంటనే రాజీనామా చేయ్..

ఉంటే, నువ్వు మగాడివైతే వెంటనే రాజీనామా చేసి రా," అని ఆయన అన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆగ్రహంగా కడియం శ్రీహరి 200 కోట్లకు అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఆరోపించారు. "టాల్ మ్యాన్ అని చెప్పుకుంటావు కదా? ఏమైంది నీ పౌరుషం?" అని కూడా ప్రశ్నించారు. తాటికొండ రాజయ్య ఒక వైపు కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో చెప్పడానికి భయపడుతున్నాడని చాటుకున్నారు. ఎంతవరకు స్పీకర్ చర్యలు తీసుకుంటారో చూడాలి, లేకపోతే స్పీకర్ ను న్యాయస్థానానికి లాగుతామని హెచ్చరించారు.

అంతేకాకుండా.. "కుక్కకు ఉన్న విశ్వాసం, ఇంగిత జ్ఞానం కడియం శ్రీహరికి లేదు. ఒకవేళ బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే ఒప్పుకొని ముక్కు నేలకు రాసి కేసీఆర్ ని కలువు. BRS లో ఉంటే తెలంగాణ భవన్ కు రా, యూరియా సమస్యలపై మాట్లాడి బీఆర్ఎస్ కు న్యాయం చేసే విధంగా ముందుకు వస్తే, తప్పకుండా నిన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అంటాం," అని పేర్కొన్నారు.



## జెండాలు, పార్టీల్లేవ్

మొదటిపేజీ తరువాయి

ఉద్యమాలు ఆగిపోతాయనుకోవడం వెర్రితనం అవుతుంది. ఇది ఏమాత్రం మంచిది కాదు' అని ప్రభుత్వాన్ని ఈటల హెచ్చరించారు. రుణమాఫీ బకాయిలు రూ.9 కోట్లు ఉన్నాయని, ఆ ఫైల్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్‌లో ఉందని వ్యవసాయ శాఖ కార్యదర్శి చెప్పినట్లు ఈటల తెలిపారు. అయితే, రైతులకు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, చీఫ్ సెక్రటరీ గురించి తెలియదని, వారికి కావాల్సింది రుణమాఫీ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణవ్యాప్తంగా అందరికీ రుణమాఫీ చేశారని, మరి ఘట్‌కేసర్, మేడ్చల్ రైతులు ఏం పాపం చేశారు? అని ఈటల ప్రశ్నించారు. ఈ సమస్య పరిష్కారం కోసం అవసరమైతే తానే స్వయంగా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరి, రైతులను వెంట తీసుకువెళ్తానని రాజేందర్ హామీ ఇచ్చారు.

## ప్రకాశం జిల్లా రాచర్ల మండలంలో త్రుటిలో తప్పిన ప్రమాదం

- **శ్రీశ్రీశ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవాలయం వద్ద త్రుటిలో తప్పిన ప్రమాదం.**

**గిద్దలూరు, సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):** రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవాలయం వద్ద శనివారం ప్రమాదం త్రుటిలో తప్పింది. ఆలయానికి ఆనుకుని ఉన్న లక్ష్మమ్మ కోనేరు వద్ద కొండచరియలు ఒక్కసారిగా విరిగి పడడంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటన కారణంగా స్వామివారి దర్శనం తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య వెల్లడించారు. పెద్ద ప్రమాదం తప్పడంతో భక్తులు ఊపిరిపీల్చుకున్నారు.



## ఎస్సీ హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థులకు కరెంట్ షాక్

**భూపాలపల్లి సెప్టెంబర్ 13(సిద్దిపేట పవర్):**

భూపాలపల్లి మండలం గొల్లబుద్ధారం ఎస్టీ హాస్టల్‌లో శనివారం హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో ఇద్దరు విద్యార్థులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. హాస్టల్లో వార్డెన్ విద్యార్థులను చెట్టు ఎక్కి కొమ్మలు కొట్టాలని చెప్పగా వారు కొమ్మలు కొడుతుండగా ఇద్దరి విద్యార్థులు విద్యుత్ షాక్ కు గురయ్యారు. ఈ ప్రమాదంలో 9వ తరగతి చదువుతున్న రాజేందర్ అనే విద్యార్థికి గాయమైంది. కాగా బాలుడిని జిల్లా కేంద్రంలోని ప్రధాన అస్పత్రికి (వంద పడకలు) ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్వల్ప గాయాలపాలైన మరో విద్యార్థిని హాస్టల్లోనే ఉంచారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వార్డెన్ విద్యార్థులతో ఇలాంటి ప్రమాదకరమైన పనులు చేయించడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఏడు దశాబ్దాల వైద్య సేవల గాథ... గాంధీ మెడికల్‌కళాశాలకు జయహో

- **నేడు 71వ వ్యవస్థాపక దినోత్సవం**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 ( సిద్దిపేట పవర్ ):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చిన్నగా పీపుల్స్‌మెడికల్‌కాలేజీగా మొదలైన గాంధీ మెడికల్‌కాలేజీ నేటికి 71 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇప్పటి వరకు దేశ, విదేశాల్లో నిష్ణాతులైన వేలాది మంది వైద్యులను తయారు చేసి, వైద్యరంగంలో అగ్రగామిగా నిలిచిన ఈ కళాశాలను వైద్యులను తయారు చేసే కర్మాగారం గా విశ్లేషిస్తారు.దేశంలోనే గాంధీ మెడికల్ కాలేజీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 1954 సెప్టెంబర్14న అన్వర్‌ఉలామ్‌ఎడ్యుకేషనల్‌సొసైటీ ఆధ్వర్యంలో 40మంది విద్యార్థులతో పీపుల్స్‌మెడికల్‌కాలేజీ ప్రారంభమైంది. 1955 జూన్25న హుమాయూన్‌నగర్‌లో కొత్త భవనాన్ని అప్పటి రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్‌ప్రారంభించారు. 1958 జూలైలో బషీర్‌బాగ్‌కు తరలించి గాంధీ మెడికల్‌కళాశాలగా పేరుమారింది. 2003లో సికింద్రాబాద్ లో ఉన్న ప్రస్తుత ఆధునిక భవన సముదాయం అందుబాటులోకి వచ్చింది. 1950-60 దశకంలోనే గాంధీ ఆస్పత్రి మెడికల్ కాలేజీకి అనుబంధమైంది. ఇప్పుడు విశాలమైన స్థలంలో గాంధీ మెడికల్ కాలేజీ,ఆసుపత్రి ఒకే ప్రాంగణంలో ఉన్నాయి.

**అలుమ్నీ సేవలు**

గాంధీ మెడికల్‌కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన విద్యార్థులను గోల్డ్ మెడల్స్, ప్రోత్సాహక బహుమతులతో సత్కరిస్తూ, వారిని ప్రోత్సహిస్తోంది. పేద విద్యార్థులను ఎంపిక చేసి స్కాలర్ షిప్ లు అందిస్తుంది. అలాగే వైద్య పరికరాలను, ముఖ్యంగా కోవిడ్ సమయంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించింది. ఈ నెల 14న గాంధీ మెడికల్ కాలేజీ ఆవరణలోని అలుమ్నీ భవనంలో 71వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి నిమ్స్‌మాజీ డైరెక్టర్‌రాజారెడ్డి, డీఎంఈ నరేందర్‌కుమార్, గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ కే. ఇందిర, సూపరింటెండెంట్ ఎన్. వాణి, టీజీఎస్‌ఎమ్సీ చైర్మన్ డా..కే.మహేశ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు అలుమ్నీ అసోసియేషన్‌అధ్యక్షుడు డాక్టర్‌జీఆర్‌లింగమూర్తి,




కార్యదర్శి వెంకటరత్నం తెలిపారు.ఈసందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పీజీ, సూపర్ స్పెషాలిటీ,యూజీ వైద్య విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ను అందచేస్తారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 13 ప్రతినిధి** సిద్దిపేట జిల్లా దుబ్బాక స్థానిక శాసన సభ్యులు కార్యాలయం ( ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ )లో దుబ్బాక నియోజకవర్గంకు చెందిన వివిధ మండలాల మరియు గ్రామస్తులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను(ముఖ్యమంత్రి సహాయనిది) లబ్ధిదారులకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ సహాయ నిది ని అందరు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తులు ఉంటే క్యాంప్ కార్యాలయయంలో అందజేయాలని కోరారు.లబ్ధిదారులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ తదితరులు





## దళిత జర్నలిస్టుల ఫోరం పోస్టర్ ఆవిష్కరణ

**చేర్యాల, సెప్టెంబర్ 13 (సిద్దిపేట పవర్)** చలో హైదరాబాద్ దళిత జర్నలిస్టు ఫోరం 10 వ రాష్ట్ర మహాసభలు రవీంద్ర భారతి లో జరిగే కార్యక్రమము విజయవంతం చేయాలని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. చేర్యాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మరియు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల అన్నమ్మ నవజీవన్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, ఆడెపు చంద్రయ్య, అందె నాని బాబు,పాల లక్ష్మినారాయణ, తడక లింగం , ముస్త్యాల యాదగిరి, ఆరుట్ల వినీత్, నీలం సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఉద్యోగులకు డిఏలు ఇవ్వమంటే రేవంత్ రెడ్డి నన్ను కోసుకొని తిన్న పైసలు లేవు అంటుండు

- **రిటైర్ అయిన ఉద్యోగులకు ఎదురు చూపులు**
- **కోర్టుకు పోయినా బెనిఫిట్స్ రాని పరిస్థితి.**
- **మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట సెప్టెంబర్ 13:** సిద్దిపేట ఎన్జీవో భవన్లో టీఎన్జీవో ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు విద్యార్థులకు సన్మానం కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఈరోజు సన్మానం పొందిన ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా నా శుభాకాంక్షలు అభినందనలు పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన చిన్నారులకు నా ఆశీస్సులు తెలిపారు ఈ భవంతో నాది రెండు దశాబ్దాలు ఏళ్ల అనుబంధం వారందరి ఆశీస్సులు ప్రేమ నాపై ఎప్పుడూ ఉన్నాయని ఇకమీదట కూడా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు ఉపాధ్యాయులకు ఉద్యోగులకు డిఏలు ఇవ్వకుండా రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఎదురుచూపులు చూస్తున్నారని కోర్టుకు పైన బెనిఫిట్స్ రాని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు ఒకవైపు కాళేశ్వరం పోలింది అంటూనే మల్లన్న సాగర్ నుంచి మోసిలో గోదావరి నీళ్లు పోసేందుకు ₹7,000 కోట్లతో టెండర్లు పిలిచారు మరి పైసలు లేకుంటే 7000 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతూ రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అన్నారు జిహెచ్ఎంసిలో హై లెవెల్ బ్రిడ్జిలు ఫ్లై ఓవర్లు నిర్మించేందుకు మరో ఏడు వేల కోట్లతో టెండర్లు పిలిచారు హెచ్ఎండిఏ లో 10 వేల కోట్ల రూపాయలకు ఆర్ అండ్ బి లో 16 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలుస్తున్నారు గురుకుల పాఠశాలలోనేమో మూలకు పడేసి 25 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు పిలుస్తున్నాడు ఇరిగేషన్ లో 10 15 వేల కోట్లకు టెండర్లు పిలిచాడు మొత్తం లక్ష కోట్ల టెండర్లు పిలిచాడు ఉద్యోగులకు రిటైర్డ్ ఉద్యోగులకు డిఏలు పెన్షన్ బెనిఫిట్ లు ఇవ్వమంటే పైసలు లేవు అంటాడు వీటికి మాత్రం లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు మీ ప్రభుత్వం ప్రాధాన్యతలో ఉపాధ్యాయులు ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు లేరా ఎందుకు రావడం లేదు అన్నదే దయచేసి అందరూ ఆలోచించాలి కోవిడ్ పెద్ద నోట్ల రద్దు వంటి మాంధ్యాలను సైతం ఎదుర్కొన్నాం. అయినా తెలంగాణలో ఏనాడు డిఎ లాగలేదు పిఆర్సి ఆగలేదు కానీ ఇప్పుడు పిఆర్సి గురించి అడిగే పరిస్థితి లేదు. దేశంలోనే బెస్ట్ పిఆర్సి ఇచ్చిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం 43% ఇచ్చాము రెండు సార్లు కలిపితే దాదాపు 73% ఇచ్చామని గుర్తు చేశారు కానీ ఈరోజు పిఆర్సి ప్రశ్న లేదు ఐదు డిఏలు పెండింగ్ ఉన్న రాష్ట్రం భారతదేశంలో మరొకటి లేదు ఒక్క తెలంగాణ తప్ప ఓ పి ఎస్ ప్రశ్న లేదు ఏరియర్స్ లేక నిధులు లేక కాదు బుద్ధిలేక ఇవ్వడం లేదు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ఎందుకు ఆపారు ఇప్పటికే తెలియదు సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ఆపేశారు రాగి జావా ఇచ్చే కార్యక్రమాన్ని ఆపేశారు మహిళా సంఘాలకు ఇస్తామన్నారు జీతాలు ఇవ్వలేదు కరెంటు బిల్లు కడతామన్నారు అప్పుడు ఇప్పుడు కరెంటు బిల్లు ప్రభుత్వమే కట్టింది ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 47 వేల మంది పిల్లలు తగ్గారు 2 లక్షల మంది పిల్లలు పెరిగారు అని రేవంత్ రెడ్డి చెప్తున్నాడు అబద్ధాలు ఆడడంలో రేవంత్ రెడ్డికి అవార్డు ఇవ్వాలని అన్నారు అద్భుతమైన పర్యాటక క్షేత్రంగా మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ అభివృద్ధి జరిగేవి విద్యలో ఒక్క ఎల్ఎల్బి మినహా అన్ని సిద్దిపేటకు వచ్చాయి కొత్తలా కాలేజీ బ్యాన్ ఉండటం వల్ల సాధ్యం కాలేదు బాధాకరమైన విషయం ఏమిటంటే సగం కట్టిన వెటర్నరీ కాలేజ్ ని కొడంగల్ కు ఎత్తుకుపోయిండు నాకేమో మనసులో మనుషుల డాక్టర్ పంటలు డాక్టర్ పశువుల డాక్టర్ చదువుల సిద్దిపేట ఉండాలని ఉండేది సగం కట్టిన కాలేజీని ఎవడైనా వెతుకుపోతాడా కావాలంటే కొత్తది కట్టుకో రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు వెయ్యి పడకల ఆసుపత్రి కట్టిన రెండు సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు మిగిలిన కొన్ని పనులు అలాగే ఉన్నాయి అది పూర్తి చేయాలని మొన్న మంత్రిని అడిగితే సిద్దిపేటకు వెయ్యి పడకల ఆసుపత్రి అవసరమా అంటూ రంగంగా మాట్లాడారు ఒక మంత్రి అలా మాట్లాడవచ్చునా అవసరమా అని అనడంపై బాధాకరమని అన్నారు సిద్దిపేట ఆసుపత్రి అవసరమా అన్న మాటలు మీకు తగదు ఆ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు వెయ్యి పడకల్లో కీమోతెరఫీ కార్డియాలజీ విభాగం సహా అన్ని రకాల సేవలు అందాలని చూసాము ప్రభుత్వం మారిపోతే ప్రజలకు చేయాలనుకున్న మంచి పనులను ఆపుతారా అంటూ మంత్రి ఆవేదనని వ్యక్తపరిచారు

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన బండ కార్తీక చంద్రారెడ్డి

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 ( సిద్దిపేట పవర్ ) :**

బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఇటీవల నూతనంగా నియమితులైన మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీలో తనకు సముచితమైన ప్రాధాన్యత కల్పించినందుకు కిషన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొంతకాలంగా అంకితభావంతో పార్టీకి తాను అందించిన సేవలను గుర్తించినందుకు పార్టీ జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కార్తిక రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండ చంద్రారెడ్డి, మేకల సారంగపాణి, పోచయ్య యాదవ్, వీరన్న, సంపత్, రాజ్ కుమార్, రాజేష్ ఉన్నారు.






## ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన టీజీడీజెసి నాయకులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం**

:అటవి అభివృద్ధి సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బిఅర్ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి ని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిడిజెఎసి) నాయకులు బొంగోని శ్రీశైలం గౌడ్, పిడిచేటి నారాయణ, తన్నీరు సాయిలు పరామర్శించారు. ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం నాడు జగదేవపూర్ మండలం దౌలపూర్ లో వంటేరు వజ్రమ్మ చిత్ర పటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిజిడిజెఏసి నాయకులు గూడూరి దుర్గయ్య, పోతుల నర్సింలు, పేర్ల నర్సింలు, నీరుడి నర్సింలు, గుంట్టి ఐలయ్య, గూడూరి బాబు, శివలింగు సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాణ మార్గదర్శకులు..!

- **ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**సిద్దిపేట పవర్, దుబ్బాక, సెప్టెంబర్ 13:** ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాణ మార్గదర్శకులని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి కన్వెన్షన్ లో ట్రెస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు హరీష్ రావుతో కలిసి మాట్లాడారు.. తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అధికారం లో ఉన్నా లేకున్నా అందరికీ మన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు అండగా నిలబడుతున్నారని కొనియాడారు. మిగతా రంగాలలో వలే ప్రైవేట్ విద్యా రంగంలో కూడా విపరీతమైన పోటీ ఏర్పడిందని, నూతన సాంకేతిక విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. కృతిమ మేధ తో సవాళ్లు ఏర్పడనున్నాయని వాటిని ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఓల్డ్ బోయిన్ పల్లిలో మత్తు మందు తయారీ గుట్టు రట్టు

- **మూతపడిన స్కూల్ లో మత్తు పదార్థాల తయారీ**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 ( సిద్దిపేట పవర్ ):** గుట్టుగా తయారు చేసిన మత్తు మందును తీసుకెళ్తుండగా ఈగల్‌టీం పట్టుకున్న ఘటన ఓల్డ్ బోయిన్ పల్లిలో చోటు చేసుకుంది. విశ్వసనీయ కథనం మేరకు సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్పల్లి పిఎస్ పరిధిలోని మూతపడిన మేధా పాఠశాలలో పక్కా సమాచారంతో ఈగల్ టీం అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. దాడుల్లో ఈగల్ టీంకు పాఠశాలలో ఆల్ఫాజోరం తయారు చేసే యంత్రాలు కనిపించగా, వాటితో పాటు లక్షలు విలువ చేసే మత్తుమందును స్వాధీనం చేసుకున్నారు.పాత స్కూలు భవనంలో మత్తు పదార్థాలు తయారు చేస్తున్నట్లు గుర్తించిన ఈగల్ టీం వారిని విచారిస్తున్నారు. గత కొంతకాలంగా మూతపడిన పాఠశాలలోనే అక్రమంగా మత్తు పదార్థాలను తయారు చేస్తున్నట్లు ఈగల్ టీం గుర్తించారు. కాగా స్కూల్ లో మత్తుమందు తయారు చేసేందుకు ఉపయోగించిన రియాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ విషయమై పోలీస్ అధికారులు అధికారికంగా వివరాలు ఇంకా వెల్లడించలేదు. కాగా మత్తుమందు తయారు చేసి ఏపి ప్రాంతాలకు తరలిస్తున్నారు...అసలు ఈ మత్తుమందు రాకెట్ వెనక ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మల్కాజిగిరిఎంపీ ఈటల రాజేందర్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్డిసి చైర్మన్‌వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం జగదేపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బీ ఆర్ ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్.అయన వెంట మనోహర్ గౌర్రె భాస్కర్ బీజేపీ మండల ప్రసిడెంట్ ఇల్లయ్య బుద్ధ మహేందర్ గుర్రం శ్రీధర్ కుమార్ నర్సమ్మ నాగరాజు అనిత మధుసూదన్ రెడ్డి బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం రైతు వేధికల్లో పడిగాపులు

- **రైతులు రైతు వేధికల్లో పాసు బుక్కు ఆధార్ కార్డు పట్టుకొని యూరియు కోసం వేచి చూస్తున్న రైతులు**
- **మండల కో అప్షన్ సభ్యులు ఐక్బాల్**



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** రైతులు యూరియా గురించి పొద్దున లేస్తే పాస్ బుక్కులు ఆధార్ కార్డు తీసుకొని రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తుంటే పట్టించుకునే నాధుడే లేదని గంటల తరబడి నిద్రహారాలు లేకుండా లైన్లో నిలబడి చంటి పిల్లలకు తీసుకొచ్చి లైన్ లాగా అక్కకు కూర్చుని పాలు ఇచ్చుకుంటూ యూరియా గురించి పడిగాపులు కాస్తుంటే పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు యూరియా స్టాక్ వేసుకోవడానికి రైతులు లైన్లు కడుతున్నారని అన్నారు. బిజెపి నాయకులు టిఆర్ఎస్ వాళ్లు రైతులను రెచ్చగొట్టి యూరియా కోసం లైన్లు కట్టిస్తున్నారని అంటున్నారు. ఇది ఎంతవరకు సమాజసం మీరు కాంగ్రెస్ బిజెపి నాయకులు రైతు వేదికల వద్దకు గ్రోమోర్ సెంటర్ల వద్దకు వచ్చి రైతులతో మాట్లాడి చూడండి మీకు తెలుస్తుంది ఏసీ రూమ్ లో కూర్చుని మీడియా ముందు మాట్లాడితే కుదరదు కాంగ్రెస్ ప్రభుత్వా నికి దమ్ముంటే ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలు జరిపి చూడండి మీ పార్టీ పరిస్థితి తెలుస్తాది ప్రజల్లో విశ్వాసం కోల్పోయామని కాంగ్రెస్ నాయకులు లోకల్ బాడీ ఎన్నికలు జరపడం లేదు గ్రామాలలో పట్టించుకునే నాయకులూ లేక డెంగ్యూ మలేరియా లాంటిది రోగాలతో జనాలు చచ్చిపోతున్నారని వందల మంది హాస్పిటల్ పాలవుతున్నారని అయినా గాని ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు కాబట్టి వెంటనే స్పందించి రైతులకు యూరియా ఇచ్చి లోకల్ బాడీ ఎన్నికలు జరపాలని టిఆర్ఎస్ పార్టీ పరంగా మేము కోరుకుంటున్నామని అన్నారు.